[illegible]

[illegible]

కృష్ణశతకము.

ఇది

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

1921

[illegible]



శ్లో॥ ఆలోడ్య సర్వశాస్త్రాణి విచార్యైవం
ఇదమేకంతు నిష్పన్నం ధ్యేయోనారాయణస్సదా॥
జన్మాంతరసహస్రేషు తపోధ్యాన సమాధిభిః ।
నరాణాం క్షీణపాపానాం కృష్ణేభక్తిః ప్రజాయతే॥
నిమిషం నిమిషార్థంవా ప్రాణినాం విష్ణుచింతనం ।
క్రతుకోటి సహస్రాణాం ధ్యానమేకం విశిష్యతే॥
హరేర్నామైవ నామైవ నామైవ మమజీవనం ॥
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతిరన్యథా॥

ఇదం శరీరం శతసంధి జర్ఝరం
పతత్యవశ్యం పరిణామ దుర్లభం
కిమౌషధం పశ్యసి మూఢదుర్మతే
నిరామయం కృష్ణరసాయనంపిబ॥

కృష్ణకృష్ణేతి కృష్ణేతి యోమాంస్మరతినిత్యశః ।
జలంభిత్వాయథాపద్మం నరకాదుద్ధరామ్యహమ్॥

... ... (పాండవగీతా.)

క॥ భూషణములు చెవులకు, బుధ ।
తోషణము లనేకజన్మ దురితౌఘవిని ।
శ్శోషణములు, మంగళతర ।
ఘోషణములు, గరుడగమన గుణభాషణముల్॥

(భాగవతము.)

శ్రీగురుపరబ్రహ్మణేనమః.

శ్రీశారదాంబాయైనమః.

కృష్ణశతకము.

ధ్యానము.

శ్రీ రుక్మిణీ మనోహర ।
పారావారసుగభీర భద్రాకారా ।
శౌరుసముధీర ! సతతం
దారా ! యదువీర ! రిపువిదారా ! కృష్ణా॥ ౧

క॥ సారాచారా ! నందకు ।
మారా ! నిజరూపవిజిత మారా ! సుజనా ।
ధారా ! రణశూరా ! దధి ।
చోరా ! గోపీవిహార సుందర ! కృ॥ ౨

క॥ మునిమానస సంచారా ।
ఘనకల్మషదూర ! విమలకౌస్తుభహారా ।
వినుతగుణాలంకారా ।
అనుస్మృతమనుజవ్యథాపహారా ! కృ॥ ౩

కృష్ణశతకము

క॥ విష్ణూ! సేవకజిష్ణుభవ।
ధిష్ణూ! సుకవీంద్రసాధు హృదయాంతరవ।
ర్తిష్ణూ! వేదోద్యానచ!
రిష్ణూ! దుర్జననిరాకరిష్ణూ! కృ॥ ౪

క॥ శౌరి! మురవైరి నర।
హరి! కమనీయకాంచనాంబరధారీ।
నారిజనహారి! నగ।
ధారి! యఘహారి! విశ్వధారి! కృ॥ ౫

క॥ శీలా! గుణజాలా! గో
పాలాఖిల వర్ణధర్మపాలా! శ్రీభూ।
నీళాధవ! కాలాత్మక!
బాలార్కోపమ కిరీటభాసుర! కృ॥ ౬

క॥ వరదా! ముకుంద! దామో।
దర! దాసావన! సరోజదరచక్రగదా।
ధర! దావానలభక్షణ।
ద్విరదాధిపరక్ష! శౌరి తీర్థా కృ॥ ౭

క॥ ధీరా! శ్రితమందారా।
దారాపుత్రాదిబంధతతి పరిహారా।
హారాంచిత మణిహారా।
వారాంనిధి నిజసుఖైకవాసా కృ॥ ౮

కృష్ణశతకము.

క॥ వరమణికుండలభాసుర ।
సురవైరిసతీగళస్థసూత్రవిహారా ।
హరముఖ్యామరశేఖర ।
ఖరకరచంద్రానలాంబకా ! శ్రీకృ॥ ౯

క॥ మునిలోకనిత్యజీవన ।
వననిధిసంగుప్తదైత్య బలమాపదమునా ।
మనసిజనిభతను విలసన ।
సనకాది మహామునీంద్ర సన్నుత ! కృ॥ ౧౦

పశ్చాత్తాపము.

క॥ గడిచెను బెద్దయుఁ గాలము ।
గడిచిరి పెద్దలును గురులు గానున్న జనుల్ ।
గడిచెను సగమాయువు వే ।
గడిచెను నాబుద్ధి నిన్నుఁ గానక కృష్ణా॥ ౧౧

క॥ దినములు మాసములును హా ।
యనములు వెనువెంటఁబాఱు నటులుండిన నీ ।
జనములు సొకప్పుడును దమ ।
మనముల నిఁక దలపరెట్టి మాయో ! కృ॥ ౧౨

క॥ మనసేలకొ నిను జేరదు ?
మన్ననును ద్రిప్పంగరాదు, మఱి దానివిధం ।

బును సుంతయుఁ దెలియదె యే ।
దినుసో యద్భుతాని నీవె తెలియుదు, కృ॥ ౧౩

క॥ గతియేమి నీవె సంగిన ।
మతియేసినఁ జేరరాదు, మన్నన వలదే ।
నుతియింతు నెట్లు నిను స ।
స్తుతి నేలుము చెడ్డత్రోవ మాన్పుచుఁ గృ॥ ౧౪

క॥ బాల్యమును దాటి ల, స్త్రీ
లౌల్యము జవ్వనమునందు లభియింపగ బ్రా ।
బల్యపు ముదిమిని మతిచాం ।
చల్యమునై జీవయాత్ర జరుగును కృ॥ ౧౫

క॥ ఎప్పుడును దెలివియీ గతి ।
తప్పుడు తెరువున నెచనియె దగ కాలము తాఁ ।
జెప్పుడు సేయక గడిచెని ।
కెప్పుడు నీపదముఁ గొల్వ నెంచును కృ॥ ౧౬

— సమాప్తము. —

క॥ శ్రీదము లంబురుహప్రతి ।
పాదములు రమాలలాట భాస్వత్తిలకా ।
మోదములు నైన నీమృదు ।
పాదముల లిఖింతు హృదయ పటమునఁ గృ॥ ౧౭

కృష్ణశతకము.

క॥ శరణములు దీనులకు, సం ।
స్మరణములు సమస్తయోగి జనములకు, సము ।
ద్ధరణములు భవములకు నీ ।
చరణము లవ్వాని నుతియె సత్కృతి కృష్ణా॥ ౧౮

క॥ గొడుగులు వెతలెండలకును ।
బిడుగులు చెడుపాలగుదండి పిండులకును నే ।
ల్తొడగులు నేలకొందుకునీ ॥
యడుగులు వానికి జోహారు లయ్యా ! కృష్ణా। ౧౯

— విచారము. —

క॥ పుట్టించి ప్రాణిసంఘము ।
రెట్టించినఁ బ్రీతిఁ బ్రోచి, రేలుంబగలున్ ।
బట్టించి మాయమురలన్ ।
గిట్టించుట నీకదేమి క్రీడయొ కృష్ణా॥ ౨౦

క॥ ఒక్కఁడుగ వెలుగుచుండియు ।
నెక్కుఁడు రూపములఁదాల్చి, యెల్లనునీవై ।
ప్రుక్కుక బాధల మాయకు ।
జిక్కకపై నుంట బహువిచిత్రము, కృ॥ ౨౧

క॥ అగనగఖగ మృగనరప ।
న్నగకీట క్రిమి నదీవనధి సంఘములన్ ।

కృష్ణశతకము.

అగణితమగు నీసృష్టిని ।
బొగడగనగునె యదెట్టి ప్రౌఢకుఁ కృ॥ ౨౨

క॥ తోరంబు చూడనీసం ।
సారం బదియెట్లుమోవ జాలితివో తదా ।
ధారంబగు నాహారము ।
నీరంబును నెట్లొనర్ప నేర్చితో కృ॥ ౨౩

క॥ పిల్లలు తల్లికివలె భూ
వల్లభునకు నరులవలె నుపాధ్యాయునికిన్ ।
బిల్లలువలె నీదగుప్రజ ।
లెల్లరు నీకొకటికాదె యెన్నఁగఁ కృ॥ ౨౪

క॥ ఒకనిని జ్ఞానాధికునిగ ।
నొకనిని ఽజ్ఞానిగాను నొనరించుచు వే ।
ఱొకనిని సౌభాగ్యుని నొం ।
డొకనిని నిర్భాగ్యుఁ జేయు టొప్పునె కృ॥ ౨౫

క॥ కర్మిష్ఠులు తత్తత్కృత ।
కర్మంబని కాలవిధులు గ్రహబలమనుచున్ ।
ధర్మములు పలుకుదరు నీ ।
మర్మము, కాదితరమెంత మాత్రము కృ॥ ౨౬

క॥ నీమర్మములను లీలల ।
నీమాయల నీగుణముల నీరూపములన్ ।

కృష్ణశతకము.

నీమార్గముల మహాశ్రుతి ।
తాముపలుకులకునైన నుడువఁ దరమే ! కృష్ణా॥ ౨౭

క॥ ఎంతటివాడను నే? నీ ।
యింతింతనరాని మహిమ నెన్నఁగ, మఱినే ।
నెంతటి వాఁడను? నీయం ।
దెంతైనను భక్తి పుట్టనిప్పుడు కృష్ణా॥ ౨౮

క॥ ఎవ్వఁడు నిన్నుతి సేయఁగ ।
నెవ్వఁడు నీగుణము లెంచ నిన్నెయటంచున్ ।
ఎవ్వఁడు నీకథఁ బలుకఁగ ।
నెవ్వఁడోఁగడు భక్తి సేతు నింతియె కృష్ణా॥ ౨౯

జ్ఞానము

క॥ తలపోసిన నీవు జగం ।
బులు పుట్టుచునుండు బహుళములుగా నీవున్ ।
దలపెట్టుకున్న నొకఁడవె ।
వెలయుదు వివరింపరాని విధమునఁ గృష్ణా॥ ౩౦

క॥ కనువిచ్చిన లోకంబులు ।
ఘనతేజముఁ గాంచి బ్రదుకఁ గలుగును, మఱినీ ।
కనుమూయ నంధకారం ।
బునఁబడి తక్షణమె లయముఁ బొందునుఁ గృ॥ ౩౧

కృష్ణశతకము.

క॥ నీవించుక నవ్విన భువ ॥
నావళి మోదమున నందఁ దేలి యాడును బళిరో ।
ఈ వేళ నొందిన భయము ।
చేవడవడ వడకి యార్తిఁ జెందును కృష్ణా॥ ౩౨

క॥ ధాత్రియె నాటకరంగము ।
పాత్రలు ప్రాణిసముదయము భవదీయేచ్ఛల్ ।
చిత్రపు సూత్రము లీవే ।
సూత్రధరుండవు నిజంబు చూడఁగఁ గృష్ణా॥ ౩౩

క॥ ధారుణి జీవులు పాములు ।
ధారుణియే పాముబుట్టి త్వన్మాయావాక్య ।
పోరమె నాగస్వరముగు ।
గారడి వాఁ డీవె యెన్నఁగా శ్రీకృష్ణా॥ ౩౪

క॥ ఇన్నియు నేటికి నీయం ।
దున్నవి యన్నియును దత్వ మూహింపంగ నా ।
యన్నిటియందును నీవే ।
యున్నాఁడవు పూర్ణమూర్తి నెప్పుడుఁ గృష్ణా॥ ౩౫

— అనర్ఘత. —

క॥ నీకొలు కన్నంబులఁ గా ।
నీ కమనీయాంబరముల నెఱసొమ్ములఁ గా ।

నీకడు దక్షిణలంగా ।
నీ కేలెత్తి మ్రొక్కఁగుటకు నేరను కృష్ణా॥ ౩౬

క॥ నీకొలు కొక జన్మంబో ।
లేకొక దేవాలయంబో లేకుత్సవమో ।
లేక నటన గానములో ।
యేకరణిం జేయఁజాల నెద్దియుఁ గృష్ణా॥ ౩౭

— ఉపాయము. —

క॥ భవ్యంబై మునిజన సం ।
భావ్యంబై శ్రమవిరహిత పదమై సుమన ।
స్సేవ్యంబై నీ శ్రుతులకు ।
శ్రావ్యంబై పొసగు నీదుస్మరణమె కృష్ణా॥ ౩౮

క॥ జ్ఞానంబును, విజ్ఞానా ।
జ్ఞానము తెల్లమియొందుఁ గానము, అనుమా ।
స్నానము నన్నిట, మోక్షని ।
దానము పరికింప నీదు ధ్యానమె కృష్ణా॥ ౩౯

— పునర్ధ్యానము. —

క॥ శ్రీవున సూదేవోత్తము ।
దేవేంద్రా వరజ సర్వదేవ ధారా ।
దేవారి జీవహారక ।
భావింతును నిన్ను మూఢభక్తిని కృష్ణా॥ ౪౦

కృష్ణశతకము.

క॥ దేవాఖిలజీవేశ్వర !
భావాతీత ! ప్రఫుల్ల పద్మాక్ష ! భవ !
త్సేవామృతధన్యత నా !
కీవే నీ మూర్తి యెసఁగ మనసున్ కృష్ణా॥ ౪౧

క॥ కరుణానిధి ! శరణాగత !
భరణా ! నవపద్మసదృశ ఫాలనేత్రా !
చరణా ! భవవరుణాలయ !
తరణా ! నను గావుమయ్య దయతోఁ కృష్ణా॥ ౪౨

క॥ భామా మనోభిరామా !
రామానుజ ! చండదుష్ట రాక్షసభీమా !
భీమావరజ ప్రేమా !
ప్రేమంబున నన్ను మనుపవే శ్రీ కృష్ణా॥ ౪౩

— భక్తి

క॥ చిక్కవు లబ్ధికైనన్ !
చిక్కవు జడదార్లకైన జేజేయనికిన్ !
చిక్కవు దట్టపు బత్తికి !
చిక్కిన చందనమున నేమి చెప్పుదు కృష్ణా॥ ౪౪

క॥ బత్తియె మా కమురుతరుగు !
బత్తియె చేనున్న లిబ్బి బత్తియె సంతుష్టి !

కృష్ణశతకము.

బత్తిమెయిం దిత్తికొనిచ్చిన ।
బత్తి మెయినినుబట్టికొనెదు బళిర కృ॥ ౪౫

క॥ దేవకికొడుకుగ గనుటను ।
భావింప యశోద నీకు బాలిచ్చుటయున్ ।
ఏవిధి ప్రాప్తించెను జెపు ।
మోవరదా ! భక్తికలుగ కుండిన గృ॥ ౪౬

క॥ ద్రౌపదికిన్ నిండుసభన్ ।
ప్రాపించినభంగము నపుడె పాపితివికదా
చూపఱు కన్నెరుగకనటు ।
లోపుదె నీభక్తికలుగకుండిన గృ॥ ౪౭

క॥ భీముని దుర్యోధనుడలు ।
దేమియు జలంబుగ విసమునిచ్చిన వేళన్ ।
అమృతము గనియత్తనిన్ ।
ఏమిటి మెటు భక్తికలుగకుండిన గృ॥ ౪౮

క॥ కదనంబున నర్జునికిన్ ।
బదునొక యక్షౌహిణులను ప్రబలినసేన ।
న్నెదిరించ నగునె విజయం ।
బొదవునె నీభక్తికలుగకుండిన కృ॥ ౪౯

కృష్ణశతకము.

కం॥ మెప్పుగ రాజసభోజన ।
మొప్పక విదురునికుటీరమునఁ జని చనఁదగున్ ।
ఉప్పన్నమొ పప్పన్నమొ ।
యొప్పితి వటు భక్తికలుగకుండిన కృష్ణా॥ ౧౦

కం॥ ధనమును విప్రులకును ।
దనతనువును స్వామికై నొసంగ దానుర నీక ।
ప్పన మెుసరించ నేకర్ణుండు ।
నొనరునెయటు భక్తికలుగకుండినఁ గృష్ణా॥ ౧౧

కం॥ తాపసులైనం గనగా ।
నోపని నీదివ్యరూప మదకమునందెం ।
తోపుణ్యాతన ప్రూయం ।
డోపునెకన భక్తికలుగకుండినఁ గృష్ణా॥ ౧౨

కం॥ కనటోండి లేమి నిచ్చిన ।
పెసనేతెంచిన కుచేల విప్రవరుడు తా ।
నొసగిన యటుకులె సద్రుచి ।
యొసగెన్నెటు భక్తికలుగకుండినఁ గృష్ణా॥ ౧౩

కం॥ ఇదిర చెలిమికి కొలుచున ।
కుందగు మహిసుడుని నెన్న గొల్లపడఁ దుల్ ।

కృష్ణశతకము.

పొందిరి పరమసౌఖ్యము లెటు ।
లొందిరి నీభక్తికలిగి యుండినఁ గృ॥ ౫౪

క॥ వేయేల పలుకవలె నొం ।
డే యెడ దుఃఖములఁ బాసి తిరుగఁగ రాదె ।
శ్రీయెటు వడసి సుఖంపడి ।
రోయనఘా ! భక్తికలిగి యుండినఁ గృ॥ ౫౫

క॥ తృణమైనను నీయొక్కక ।
రుణ కల్గిన మేరువగుచు రూపొందు మతిన్ ।
తృణమగు మేరువు నీదుక ।
రుణ కల్గనియెడల నిద్ది రూఢము కృ॥ ౫౬

క॥ పరగన్ నిను బ్రేమెక్కుడు నా ।
శిరమే శిర, మర్చనంబు సేయంగల యా ।
కరమే కర, మూహించెడు ।
నరుఁడే నరు, డెన్నిచెప్పినన్ శ్రీ కృ॥ ౫౭

క॥ తద్దయు నీకై వచ్చెడు ।
ప్రొద్దే ప్రొద్దు, త్వదీయ పుణ్యచరిత్రల్ ।
ముద్దుగఁ బల్కు మనుండెడు ।
సుద్దులె సుద్దులు, దుర్జన నిషూదన ! కృ॥ ౫౮

కృష్ణశతకము.

క॥ దేవా! నినుఁగూర్చిన యా ।
సేవలె సేవలు, తలంచు చిత్తమె చిత్తం ।
బే వేరవున నిం జేరెదు ।
త్రోవలె త్రోవలు వదువఁగఁ బొడఁగినఁ గృ॥ ౫౯

భక్తిమాహాత్మ్యము.

క॥ ఏతటి నీకథ వ్రాయని ।
వ్రాతలు రోతలు త్వదీయ పదపద్మములన్ ।
ప్రీతిగఁ బూజింపని యా ।
చేతులు చర్మంపు బొమ్మచేతులు కృ॥ ౬

క॥ శీలత నిను బలుకని యా ।
నాలుక పేలిక నినువిడనాడి క్రమింతం ।
జాలిన మానవు నాయు ।
ప్రాలము గాలము తలంపఁగా శ్రీకృ॥ ౬౧

క॥ కన్నుఁగ నిం జూడని యా ।
కన్నులు పున్నలు త్వదీయ కథలన్ వినరా ।
యున్న చెవులు గవులికనీ ।
యున్ని నిధనము నిధనము కొనఁగం గృ॥ ౬౨

క॥ అరయఁగ నినుఁ జెప్పనియా ।
గురువులు బరువులు త్వదాజ్ఞఁ గ త్రిమ్మగని యా ।
దారసుతాదర లవ్వారల ।
గురుఘాతులు ఘాతులెన్నికొనఁ శ్రీకృ॥ ౬౩

భక్తిఫలము

క॥ ఏటుకనీఁ బడయు కాటుక ।
మోఱకుఁదనము రేయికపకఁ బుచ్చెదు ప్రొద్దుఁ ।
వెఱపును బాపఁగ నేపై ।
వఱలెడు దైవమ్మ నీదు భక్తియె కృ॥ ౬౪

క॥ పుట్టుకల సంద్రములలోఁ ।
గట్టిక్రుంచెడు కలంబు, కడునిడుములఁ బోఁ ।
గొట్టఁగఁ జాలినమందే ।
పట్టునఁ బరికింప నీదు భక్తియె కృ॥ ౬౫

క॥ పుట్టెడు కోర్కుల కునికిం ।
బట్టు, సుకంబులకు పసిడి బరణియు ముత్తిం ।
జెట్టెకుఁ గుట్టకై సుకువుగ ।
బట్టికొనెడు కొమ్మ నీదు భక్తియె కృ॥ ౬౬

ఆపాదమస్తకస్తుతి.

క॥ కాళీయుని పడగలపై ।
కేళిగతినాడివాని గీత్పంబుచు గో ।

కృష్ణశతకము.

పాలిని గోపాలిని గయ్యా ।
నేలిన నీయడుగుదోయి నెఱనమ్మితిఁ గృ॥ ౬౭

క॥ నీరిపడతి తనదు తోడపమి ।
నిరతము కడుముదము తనర నిడుకొని యొత్తం ।
గరము డరు వడుగు దాకుర ।
లరయఁగ నెటుపాసగనిట్టి యలతికిఁ గృ॥ ౬౮

క॥ ఒక్కఁడ తాలయవసుధన్ ।
మ్రుక్కఁడి నిన్ బట్టి గుజ్జమును దోలుచు రాఁ ।
జిక్కిన వానికిఁ జూపిన ।
పిక్కబలం బక్కజంబు పేర్కొనఁ గృ॥ ౬౯

క॥ ముష్టికచాణూరులతో ।
ముష్టా ముష్టిని బెనంగి పొడిచి తదసువుల్ ।
నష్టము చేసిన శౌరీ ।
త్కృష్టబలం బెంతని వినుతింతును కృ॥ ౭౦

క॥ రక్షా, నక్షత్రషోడశ ।
సహస్రసతులఁ దమిఁగొలు పుష్పసమయములందున్ ।
వర్తించునట్టి నీదగు ।
మహనీయోదారకులకిదె నమస్కృతి, కృ॥ ౭౧

క॥ రజ్జువులఁ జెక్కఁదెచ్చి ఛ ।
వజ్జనని యులూఖలమును బంధింపఁగనా ।
వజ్జకు నీడ్చుచు మద్దుల ।
సజ్జానరించిన కటికిఁ బ్రణామము కృ॥ ౭౨

క॥ కమలభవుఁడు జన్మస్థా ।
నముఁ గనుగొ పెక్క మాయనంబుల గాఁగా ।

కృష్ణశతకము.

నీకుం కి భవసాగ్రభయమూ |
లయముఁ గనలేదయ్యె రామాగ లక్షిత! కృ॥ ౨౩

క॥ పదునాలుగు లోకములను |
సదనంబగు నుదర మొక్క చాన కడుపునం |
గుదిరిచి తద్గర్భస్థుని |
బ్రదికించుట చోద్యమెన్న పరమే! కృ॥ ౨౪

క॥ ఉపేక్షిత భవదీయ కృపా |
లక్షితుఁడగు నేని వాడు లక్ష్మీయుతుఁడై |
వీక్షింప బరఁగ సిరిసీ |
వక్షస్థలముందె యెట్లు భాసిల్లెరి కృష్ణా ॥ ౨౫

క॥ తులసీదామంబును ని |
ర్మలకౌస్తుభ రత్నలసిత మాలయు వెలయం |
జెలుజె వొప్పుచుండు నీదగు |
గళమున్నఁ గుంగళములు కలుగవె, కృ॥ ౨౬

క॥ ఎప్పుడు నీకై పద్ములఁ |
గప్పుచు నుండంగ గోపికలు చనుగుత్తుల్ |
ముప్పసముల నిండెక్కుడు |
కప్పిరో డు పందిరుంబు కలిగెదు కృ॥ ౨౭

క॥ శిస్తుగ సమయుస్తాను నీ |
హాస్తగతం బట్టులుండి యయ్యో! నవనీ |
తస్తేయములని తావక |
హాస్తంబుల నిందసే ... నగునే కృ॥ ౨౮

క॥ సుడిగాలి కరుఁడు నీను |
పడిగొని దినువిధి తెగయువాని నచోటనే |

ముడిచియుంచిన నీనామముల ।
కడిది బలం బేమిచెప్పగా వశమె కృ। ౭౯

క॥ రమ చెంతనె నీముఖభవ ।
ద్మము సతతమును జూచుటన్ భ్రమరకీటన్యా ।
యమునందానే తద్రూ ।
పమొందె పద్మాఖ్యయమున బరగెన్ కృ॥ ౮౦

క॥ ఒనరగ భక్తుల వినుతుల ।
విను నెంపటి దూరమైన వెఱసత్వములన్ ।
విన లేవు నీదు కర్ణము ।
లనఘా! యిటులెంటు బిరుదు లబ్బెను కృ॥ ౮౧

క॥ వ్రేతలు బాహాహృతయును ।
ఆతత గానామృతంబు వాయురపియునెం ।
తోన్ప్రాప్తిగఁ గోలుటు నీ ।
తెలియం దేమి పూర్వఫలమో! కృ॥ ౮౨

క॥ మొలగు నీమొగము పయిన్ ।
గ్రాలెడు మీసములబంతి గడగనుతింపన్ ।
నీలోత్పలమున మెలగెడు ।
లోలంబములట్లు మిగుల ముదిరము కృ। ౮౩

క॥ సకల జగత్ప్రాణాధా ।
రకముగు వాయు వెటునుండి ప్రభవించుమహా ।
పకముయ్యె నట్టినీనా ।
సికముఖ్యమును వినుతి సేయన్ కృ॥ ౮౪

క॥ కమలము లేసరి నీనే ।
త్రములెటులన నందఁగలిగి రాజాదిత్యుల్ ।

కృష్ణశతకము.

కమలానుజ కమలాప్తా ।
ఖ్యాతులఁ వెలుగుదురు గాదె యవనిని కృ॥ ౯౪

క॥ ఉతుకితి, కృతాకృతద్వయ ।
సాత్వికులు కరుణామృత ప్రసారణ ప్రతిభగ ।
చ్ఛతులు నై వెలసెదు నీ ।
యతులకు నొకప్రసారి యుద్ధనుతి కృ॥ ౯౫

క॥ వలలెడు మయూరపింఛము ।
ముఖసీమా ఖలను వెలుగుమాడ్కి గణింపఁగ ।
కొలఁదిమీఱిన దీపించెదు ।
కలితముగఁ దలపించుచుండుఁగద శ్రీకృ॥ ౯౬

— దశావతారస్తుతి. —

క॥ నారాయణుఁడగుటగా మీ ।
నైరాశిల్లితివి గాక యల సోమకసం ।
హారంబునకై యొక యవ ।
తారం బెత్తంగవలెనె తలఁపఁగఁగ కృ॥ ౯౭

క॥ అదియేమి కూర్మరూపం ।
బదియేమి గిరీంద్ర ధరణ మాశ్చర్యముగన్ ।
తుది మొదలు లేని రూపులు ।
కదనీయవి యెవఁడు పల్కఁగలఁడో కృ॥ ౯౮

క॥ ఏభర్తయుఁ దన భార్యన్ ।
ఏభంగియైన నిల భరింగను యనగన్ ।
నీభార్యయె చెలంగెదు ।
భూభారము బోత్రివగుచు మోసితె కృ॥ ౯౯

కృష్ణశతకము.

శ్రీ

క॥ సాత్త్విక భక్తులకువరద ।
సత్త్వము, రే ఖండంబుగరిమ, సర్వాంతర్యా ।
మిత్త్వము, నరసింహాకృతి ।
తత్త్వంబున నెఱుఁగఁబడె యథార్థము కృ॥ ౯౧

క॥ ఉన్నతమగు పదవియుఁ ద్రిజ ।
గన్నుతమగు బలముకలిగి, బలిఖలునిన్ ।
చిన్నని యాచకరూపము ।
నన్ నెంచిన మహిమ నేమనంగలఁ కృ॥ ౯౨

క॥ రాజమదాంధము నణఁచఁగ ।
రాజధరాజంబులకు నరణ్యానలమై ।
రంజిల్లిన భృగురాముని ।
తేజోరూపముల సన్నుతింతును కృ॥ ౯౩

క॥ శాంతియు శీలము సత్యము ।
దాంతియుఁ దాక్ష్యంబువ్రతము ధర్మంబును మ ।
ర్యాదస్తోత్రము దయయు న ।
త్యంతముకల రామమూర్తి నభినుతి కృ॥ ౯౪

క॥ రంజింపం బాండవులను ।
భంజింపం గంసకౌరవముఖుల నీధా ।
త్రిం జనియించిన నీకుఁ ।
అంజలి నొసరింతు సజ్జనావన ! కృ॥ ౯౫

క॥ నీయవతార మహాత్త్వము ।
చేయను వ్యాసులకె వ్రాయ మిక్కిలి నటన్నన్ ।
నాయట్టి జ్ఞానశూన్యుఁడు ।
వ్రాయంగా నగునె భక్తవత్సల ! కృ॥ ౯౬

కృష్ణశతకము.

శ్రీ

క॥ అతిబలు తన కెవరుడ నను ।
చితకుని యవ్యాపితముగుఁ జెయుదగబాధాం ।
చితరూప కృత్తిధర్మ ।
స్థితినిల్పు నిన్నుఁ బ్రస్తుతింతును కృ॥

క॥ కలికాలాధర్మంబులు ।
బలిసెన్న వ్వానినెపుడు పాపుదొ ధరణిన్ ।
గలికివగు డెపుడో నీవగు ।
కలికితనం బెవ్వఁడెఱుఁగఁ గలఁడో కృ॥

క॥ బంగరుపుట్టముఁ దాల్పా ।
కొంగశాలనుదిండిఁ గూల్పా ! గుబ్బలి దాల్పా ।
సింగారపు కటివేల్పా ।
సింగపుమెయిఁ దాల్పా ! నీకు జేజే కృ॥

క॥ ఎన్నియొ జగములఁ బ్రోవరి ।
చిన్నగసేవకదుఁ గూల్చు సేవరి ! బండిం ।
దన్నినవాడవరి ! మున్ని ।
టన్నెపుడు వదుండు నట్టి తావరి ! కృ॥

— ప్రార్థన —

క॥ ఎంతేసి నిన్నుఁ బొగడఁగ ।
అంతేయగుఁ గొండనూరుతాల్ చెలుకంగా ।
సుంతేనియుఁ గొలువదు నే ।
కౌంతేయప్రాణపంచకా ! శ్రీ కృ॥

క॥ కర్షకుల మానసమునను ।
హర్షంబుగ నింతవలయు సంతయదనుకా ।

కృష్ణశతకము.

వర్షముగురిపించుచును సం ।
కర్షణత్రైలోక్యభరణ కారణ ! కృ॥ ౧౦౨

క॥ పంటలు నెర్రెడలన్నటు ।
వంటిధరణ పుట్లకొలఁది పండునటుల నీ ।
కంటంగనుఁగొనుముజగ ।
తప్పుంటక దారిద్ర్య దుఃఖదళనా ! కృ॥ ౧౦౩

క॥ ప్రజలకుఁ బలుకెఱుఁగులనే ।
రుజలును బగులంగనీక ప్రోచుము భవకే ।
షడరాణి ! ధృత కౌస్తుభమణీ ।
ప్రజకులమణి ! యఘతమస్తరణి ! శ్రీ కృ॥ ౧౦౪

క॥ ధర్మములు శీలములు న ।
తప్పర్మము లడుగంటిపోవ కలిమహిమను స్రా ।
ధర్మస్వరూప ! వానిని ।
నిర్మలగతి తొంటియట్ల నిలుపవె కృ॥ ౧౦౫

క॥ తన ప్రజల గోడుఁజూడక ।
మనుకొని పీడించి యేలుభూపతులను దం ।
డనమొనరించి ప్రజావళి ।
కానగూర్పవె సౌఖ్యవితతి సుర్వన్ కృ॥ ౧౦౬

కృష్ణశతకము.

క॥ సన్మతి మెచ్చిను మిఁకనిల ।
జన్మము రానీకుమయ్య సద్భక్తి మెయిన్ ।
మన్మానసమునఁ గొలుతు జ ।
గన్మోహన భవలతా విఖండన ! కృ

క॥ గా॥ సుబ్బరాయ కృతమగు ।
నీ సరసపు కృష్ణశతక మెవరుఁబఠింపన్ ।
వానికిఁ గృష్ణనిదయచే ।
భాసిల్లు వసుంధ్రు సకల భద్రాన్వితులై ।

కృష్ణశతకము సమాప్తము.